క్లుప్తంగా

సీతమ్మను కలిసిన ఎమ్మెల్యే



ఆత్మకూర్: తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పర్కాపురంలోని నివాసంలో సీతమ్మను ఆత్మకూర్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు రహ్మతుల్లా, పరమేష్, తులసీ రాజ్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సేవా కార్యక్రమాలతో ముందుకు..



ఆత్మకూర్: ప్రజలకు సేవ చేయడం ఎంతో పుణ్యమని వాసవీ క్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నామని వాసవీక్లబ్ జాతీయనాయకులు పద్మావతి, విజయ్‌కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఇన్‌చార్జి పులిమామిడి రమేష్, ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ నీలేష్ అన్నారు. ఆదివారం శ్రీరామ్‌ట్రేడర్స్ వద్ద వాసవీక్లబ్, వనితాక్లబ్ అధ్యక్షులు ఎలిశెట్టి గాయత్రి, రామ్మోహన్, ప్రధానకార్యదర్శి సూరంపల్లి శ్రీవిద్య, భరత్‌ల యశ్వంత్, గాయత్రీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. నాయకులు కొండనరేష్, సత్యనారాయణ, నాగరాజు, ఉదయ్, కల్వరఘు, రమేష్, ఈశ్వర్, రామకృష్ణ, మహేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



ఆత్మకూర్: నూతనంగా వచ్చిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా చోరీకి గురైన సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి ఆదివారం బాధితుడికి అప్పగించినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. ఆత్మకూర్‌కు చెందిన మ్యాదరి మహేష్ గత ఏడాది సెప్టెంబర్ 8న బైక్‌పై వెళ్తుండగా ఫోన్ పడిపోయిందని బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్‌ద్వారా సెల్‌ఫోన్ ఆచూకీని కనుక్కొని రికవరీ చేసి ఆదివారం అప్పగించినట్లు తెలిపారు. సెల్‌ఫోన్లు చోరీకి గురయిన, లేద పోగొట్టకున్న సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వివరాలను పొందుపర్చాలని సూచించారు.

జాన్‌వెస్లీ ఎంపిక హర్షణీయం

అమరచింత: సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా అమరచింత పట్టణానికి చెందిన సీపీఎంరాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఎంపిక కావడం హర్షనీయమని సీపీఎం మండల కార్యదర్శి జీఎస్. గోపి అన్నారు. తమిళనాడులోని మదురైలో జరిగిన ఆల్‌ఇండియా సీపీఎం సమావేశంలో జాన్‌వెస్లీకి సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. మదురైలో జరిగిన సమావేశాలకు మండలం నుంచి హాజరైనట్లు తెలిపారు.

26న చలో నాగర్‌కర్నూల్



పాన్‌గల్: ఈనెల 26న బీఎస్పీ ఆధ్వర్యంలో మహనీయుల జాతర పేరుతో నిర్వహిస్తున్న చలో నాగర్‌కర్నూల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు బొల్లి కుర్మయ్య, మండల అధ్యక్షులు హరిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహనీయుల జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మహనీయుల జాతరకు బీఎస్పీ ఎంపీ, నేషనల్ కో ఆర్డినేటర్ రాంజీ గౌతమ్ హాజరవుతున్నారన్నారు. జిల్లా నలుమూలల నుంచి మహనీయుల జాతరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అంజి, ప్రశాంత్, లక్ష్మణ్, వెంకటస్వామి, రాజేందర్, నర్సింహ, అశోక్ పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాములవారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పూజారులు



కొత్తకోటలో రాఘవేంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ దంపతులు



గోవర్ధనగిరిలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

సీతారాముల కల్యాణం

- లోక కల్యాణం కోసం అవతరించిన జగదభిరాముడు
- వైభవంగా సీతారాముల కల్యాణం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- భక్తుల అన్నదానం

సాక్షి, నెట్‌వర్క్: సీతారాముల కల్యాణం.. కనుల పండువగా జిల్లాలోని ఆయా రాములవారి ఆలయాల్లో, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

- వనపర్తి మండలంలోని కడుకుంట్ల, చిట్యాల, అంకూర్, అచ్చుతాపురం, నాచహళ్లి, మెంటెపల్లి గ్రామాల్లో శ్రీ రాముడి కల్యాణం భక్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీరంగాపురంలో శ్రీరంగనాథస్వామి ఆలయంలో, తాటిపాముల, నాగసానిపల్లి, కంబాళాపురం, నాగరాల, శేరుపల్లి, జానంపేటలో కల్యాణ వేడుకలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు కోలాటాలు, మహిళలు బొడ్డెమ్మలు వేస్తూ సీతారాములను ఊరేగించారు.
- కొత్తకోట పట్టణంలోని కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో, రాఘవేంద్ర స్వామి ఆలయంలో కల్యాణోత్సవ వేడుకలకు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పామాపురం, చర్లపల్లి గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. పామాపురం ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కొత్తకోటలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ దంపతులు పాల్గొన్నారు.
- ఆత్మకూర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో, బీసీకాలని శివాలయంలో, మల్లాపురం ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో జెన్కో డీఈ రూపేష్ దంపతుల ఆధ్వర్యంలో, ఆరేపల్లి, మూలమల్ల, పిన్నంచర్ల, తిప్డంపల్లి, తూంపల్లి, వీరరాఘవపురం, బాలకిష్టపూర్ గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఆయా దేవాలయాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.



పామాపురం ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుక నిర్వహిస్తున్న పురోహితులు

- పాన్‌గల్ మండల కేంద్రంతో పాటు రాయినిపల్లి, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, రేమద్దుల, శాగాపూర్, మాందాపూర్, గోప్లాపూర్, దొండాయిపల్లి, కొత్తపేట, దావాజిపల్లి, చింతకుంట, చిక్కేపల్లి, అన్నారం గ్రామాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించారు. గోప్లాపూర్‌లో శివానంద స్వాములు హాజరయ్యారు.
- వీపనగండ్ల మండల కేంద్రం, గోవర్ధనగిరి, సంగినేనిపల్లి, కల్వరాల్ల, తదితర గ్రామాల్లో సీతారాముల తలంబ్రాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
- ఉమ్మడి గోపాల్‌పేట మండలం, బుద్దారం గండి ఆంజనేయస్వామి ఆలయంలో, చాకల్‌పల్లి ఆలయంలో, కేశంపేట వేణుగోపాలస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు.
- ఖిల్లాఘనపురం, మానాజీపేట, సల్కెలాపురం, గట్టుకాడిపల్లి, పర్వతాపురం, కమాలోద్దీన్‌పూర్, ఆగారం, మామిడిమాడ గ్రామాల్లో కల్యాణ వేడుకలు నిర్వహించారు.

బరువు ఎత్తే పోటీలు

- మండల కేంద్రంలోని కుమ్మరిగేరి ఆంజనేయస్వామి దేవాలయంలో బరువు ఎత్తే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 25 కిలోల ఇనుప చక్రాల రాడ్డును విస్లావత్ రవినాయక్ 50 సార్లు ఎత్తి ప్రథమ స్థానంలో నిలిచాడు. గోనెల హర్ష 47 సార్లు ఎత్తి ద్వితీయ స్థానం, గోనెల హరికృష్ణ 42 సార్లు ఎత్తి మూడో స్థానం, రాస్కె నవీన్ 41 సార్లు ఎత్తి నాల్గో స్థానం, సుంకరి శివ 33 సార్లు ఎత్తి ఐదో స్థానంలో నిలిచారు. వారికి మొదటి బహుమతి 6తులాల వెండి పోలిశెట్టి శ్రీను అందించారు. 4, 3 తులాల వెండి పతకాలను గోండ్ల చెన్న, పోయికాటి చెన్నయ్యలు అందించారు. మిగతా వారికి రూ.2వేలు, వెయ్యి నగదు బహుమతులు అందజేశారు. బజారు ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర నిర్వహించిన షాట్‌పుట్ పోటీల్లో బైని శంకర్ 8.82 మీటర్లు విసిరి ప్రథమ స్థానంలో నిలవగా, బెస్త ప్రవీణ్ 8.48 విసిరి ద్వితీయ స్థానం, గోనెల హరికృష్ణ 8.24 మీటర్లు విసిరి తృతీయ స్థానంలో నిలిచారు. గ్రామ పెద్దలు బహుమతులు అందించారు.

ముత్యాల తలంబ్రాలు అందజేత

శ్రీసీతారాములవారి కల్యాణం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి కుమారులు సిద్ధార్థరెడ్డి, కార్తిక్‌రెడ్డిలు ముత్యాల తలంబ్రాలు ఆత్మకూరు వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులకు అందజేశారు.

- మదనపురం, దుప్పల్లి, అజ్జకొల్లు, నర్సింగాపురం, గ్రామాల్లో సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు.
- అమరచింత పట్టణంలో ఆంజనేయ, సీత, రామ, లక్ష్మణుల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ వితరణ చేశారు. జరీచీరల వ్యాపారి మాకం శ్రీనివాసులు అన్నదానం చేశారు.



అమరచింతలో కల్యాణ వేడుకలకు హాజరైన భక్తులు



గోప్లాపూర్‌లో నిర్వహించిన కల్యాణోత్సవంలో పాల్గొన్న శివానంద స్వామి



మదనాపురంలో పాల్గొన్న భక్తులు



పాన్‌గల్ మండలం చిక్కేపల్లిలో సీతారాముల కల్యాణం తిలకిస్తున్న భక్తులు



బుద్దారం గండి ఆలయం వద్ద రథాన్ని లాగుతున్న భక్తులు



ఖిల్లాఘనపురంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు



చిట్యాలలో సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి



పిన్నంచర్లలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



అమరచింతలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

ఆత్మకూర్/అమరచింత/ఖిల్లాఘనపురం/గోపాల్‌పేట: ప్రధాన మంత్రి మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కొత్తకొత్త ఆవిష్కరణలతో ప్రపంచస్థాయిలో భారతదేశానికి గుర్తింపును తీసుకొస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌భూపాల్ అన్నారు. ఆదివారం మండలంలోని పిన్నంచర్లలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నీలారెడ్డి, శివశంకర్, మనోహర్‌గౌడ్, నర్సింహ, మహేందర్‌రెడ్డి, రమేష్, హరీష్, నరేష్, లక్ష్మన్న తదితరులు ఉన్నారు.

- అమరచింత: దేశంలోని నిరుపేదలకు ప్రధాని అంత్యోదయ అన్నయోజన పథకం ద్వారా ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానిదే అని బీజేపీ మండల అధ్యక్షురాలు మంగలావణ్య అన్నారు. బీజేపీ ఆవిర్భావ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని రేషన్‌షాపులో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరాల నారాయణ, అశోక్ కుమార్, మేర్వరాజు, మంగ అంజి, క్యామ భాస్కర్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, రాకేష్ శెట్టి పాల్గొన్నారు.
- ఖిల్లాఘనపురం,గోపాల్‌పేట మండల కేంద్రాల్లో భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక దినోత్సవం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఖిల్లాఘనపురంలో తెలంగాణ చౌరస్తా దగ్గర పార్టీ సీనియర్ నాయకులు బెస్త బాలయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. గోపాల్‌పేట బస్టాండు ఆ వరణలో మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీజేవై ఎం మండల అధ్యక్షుడు ఏ. శివ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దశరథ్, గోపాల్‌రెడ్డి, విక్రం, గోపి ముదిరాజ్, ఈదమ్మ, సాయినాథ్, శివ, రమేష్, రాజు, హేమంత్, రాకేష్, రమేష్‌గౌడు,వామన్‌గౌడ్, సురేష్, వెంకటేష్, శివశంకర్, గణేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు ఆరోగ్యం ముఖ్యమే



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న శ్రీధర్‌గౌడ్

ఆత్మకూర్: పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీ రామన్ పాఠశాల పూర్వ విద్యార్థి అరవింద్ జ్ఞాపకార్థం గాయని శ్యామల రూపొందించిన పాటల సీడీని ఆడిటోరియంలో ఆవిష్కరించారు. అమరచింత గ్రామానికి చెందిన ప్రమీల, శ్రీనివాసులు దంపతులకు అరవింద్ ఒక్కడే కుమారుడని తండ్రి అనారోగ్యంతో మృతి చెందినా, తల్లి బీడీలు చుడుతూ కుమారుడిని చదివంచిందన్నారు. ఎనిమిదో తరగతిలో అరవింద్‌కు డెంగీ రావడంతో మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ తల్లి కడుపుకోతను వివరిస్తూ పాటల సీడీని రూపొందించడం గాయని శ్యామలను అభినందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్, నాయకులు శ్యాంసుందర్, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలను వ్యతిరేకిద్దాం



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి హన్మంతు

ఆత్మకూర్: ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో పనిచేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను దేశ ప్రజలందరు వ్యతిరేకించాలని సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హన్మంతు, జిల్లా నాయకుడు ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆత్మకూర్‌లో 8వ తేదీన నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, రైతులు, మైనార్టీలు, మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. 8న వనపర్తిలో జరిగే నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

శాగాపూర్‌లో చలివేంద్రం ప్రారంభం



శాగాపూర్‌లో చలివేంద్రం ప్రారంభంలో పాల్గొన్న గ్రామపెద్దలు

పాన్‌గల్: మండలంలోని శాగాపూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్లో గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ కండక్టర్ తన సొంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగిన విషయమన్నారు. గ్రామస్తులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు కానమోనిరాములు, తిరుపతి యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

గోపాల్‌పేట: చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన రేవల్లి మండలం తల్పునూరులో ఆదివారం చోటు చేసుకుంది. రేవల్లి ఎస్‌ఐ రాము కథనం మేరకు.. గ్రామానికి చెందిన బాలరాజు (58) శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రి వరకు తిరిగి రాలేదు. ఆదివారం అతడి తమ్ముడు తిరుపతయ్య గ్రామ శివారులోని చెరువు వద్దకు వెళ్లగా నీటిలో తల తేలుతూ కనిపించింది. దీంతో అతను కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా వలకు చిక్కుకొని మృతిచెంది కనిపించాడు. తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

బీటీ రణదివేకు ఘన నివాళి



బీటీ రణదివేకు నివాళులర్పిస్తున్న నాయకులు

వనపర్తి రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం సీఐటీయూ అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణదివే 35వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, పలు కార్మిక సంఘాల నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటీ రణదివే చిన్న నాటి నుంచి చదువుతో పాటు రాజకీయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి స్నేహితులకు రాజకీయాలు వివరించేవారన్నారు. సోషలిజం స్థాపన కోసం అనేక దఫాలు జైలుకు వెళ్లారన్నారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గంధం మదన్, నందిమల్ల రాములు, కే సునిత, సురేష్, యాదయ్య, మన్యం, విజయ్, మాసూమ్, రత్నయ్య, నరేష్, మన్యం పాల్గొన్నారు.